AADo1Gi16

శబరి

కొ॥ మిరియాల రామకృష్ణ
113, "వెన్నెల", కాకినాడ,
కాకినాడ - 533 003 ఫోన్-74952

మాధవపెద్ది బుచ్చి సుందర రామశాస్త్రి

390

CF

శ్రీ జాషువకవిగారి ఖండకావ్యములు

ఖండకావ్యము	1 వ భాగము	1	0	0
డిటో	2 వ భాగము	1	0	0
డిటో	3 వ భాగము	1	0	0
డిటో	4 వ భాగము	1	4	0
గబ్బిలము	1 వ భాగము	1	0	0
డిటో	2 వ భాగము	1	0	0
పిరదౌసి		1	0	0
నేతాజీ		1	0	0
బాపూజీ		1	0	0
కాందిశీకుడు		1	0	0
స్వప్నకథ		1	0	0
ముంటాజ్‌మహల్		1	0	0
స్వయంవరం		1	4	0
తెరచాటు (నాటకం)		1	8	0
వీరాబాయి (నాటకం)		1	8	0

వ ల యు వా రు :—

శ్రీ స త్య నా రా య ణ బు క్ డి పో

రా జ మ ం ద్రి

శ బ రి

మాధవపెద్ది
బుచ్చి సుందర రామశాస్త్రి

ప బ్లి ష ర్సు :
శ్రీ స త్య నా రా య ణ బు క్ డి పో
బుక్ సెల్లర్సు అండ్ పబ్లిషర్సు
రా జ మ ం డ్రి

సర్వస్వామ్యములు గ్రంథకర్తవి

శ్రీ కొండపల్లి ప్రెస్, రాజమండ్రి

1-50
రూపాయి

1951

విషయ పరిచయము

శ్రీరామచంద్రుని చరిత్రమును పూర్వులు పలువురు పలువిధముల వాకొని, దూకొని ధన్యులై నారు. తొల్లిటి కవుల యడుగుజాడల నేను గూడ ఆ రఘూత్తము కథామృతము ఖండఖండముల నాస్వాదింప దమిగలిగి పంచవటి, చిత్రకూటము, అశోక మను పేరుల కావ్య సరస్సుల నిర్మించి నా యభీష్టము కొంతకు కొంత నెరవేర్చుకొనగలిగితిని.

ఈ చిన్ని కావ్యమును నా యేర్పరచుకొనిన రామాయణములో నొక ఖండము. ఇందు శబరి భక్తితన్మయత్వము చూపఁబడినది. ఇయ్యది చింతించుటలో అధ్యాత్మరామాయణము స్మరణయం దుంచుకొని ప్రజావాణిలో దిరుగుచున్న 'శబరి విందు' అను జానపద గేయమును విస్మరింపక శబరి ఆశ్రమమునకు సీతాదేవితోఁగూడ రామలక్ష్మణు లరుదెంచినటుల ధ్వనింపఁ జేయబడినది. ఇయ్యది పాఠకలోకము గుర్తించుగాక.

—మాధవపెద్ది

రా మ దూ త

చదువంచున్నది యేమొ యున్నయదిలే చాలింక—సంగీత నా
రద సాహిత్య చతురస్మఖత్వములు నే రమ్మన్న రానేరవీ
ముదిమిన్—బుట్టుకతోడ నాకపనమున్ బొమ్మన్న బో(బోవ దం
త్యదశన్ సైతము—నిల్పమోయిహనుమన్నా ! దీని నాకల్పమున్.

సాహసమే నిజమ్మునకు(జాలదు శక్తి, మనమ్మలోని యు
త్సాహము నాపనోప నొక సత్యమహర్షి దియాశు విచ్చు ప్రో
త్సాహమె యిందుడించినది దాసుని ఆదుకొనంగ లేవ ! రా
వా హనుమాను ! రామభగవాను చరిత్ర రచింప(జూడవా ?

లోపల నంతలో(దళుతళుక్కు—మనుంజుమి పాదుకాంత దీ
క్షాపరులేనియున్ దెలియ(జాలని మంత్రరహస్యకోటి ని
ల్వోప(గ(జేసి యీకవనయోగమునం గృతకృత్యు(జేయగా
నీపయి భారముంచితిని, నీళుల ముంచెదొ పాల ముంచెదో.

భూతలమాదిగా భువనముల్ పదునాల్గిటఁగూడ నేది వి
ఖ్యాతమొ యెందుఁ ద్రోక్తమగు నక్షరమాత్రముచేతనే మహా
పాతక నాశనంబగునొ పావని! యా రఘురామచంద్ర భూ
నేత కథాసుధారసము నేను నిమిత్తముగా వెలార్చవే.

నీకవసమ్మ్మలోన గల నిగ్గునుజగ్గును లోతుఁబాతు వా
ల్మీకియెగాని యొల్లెఱుఁగ లేరట శేషుఁడొకండె నీ నవ
వ్యాకృతి పాండితీవిభవ మాకయ గల్గినదంటయఁట రా
వే కరుణించి నూల్కొనవె, వే క్కృతి పూరితిఁజేయ మారుతీ.

పాదమొకండు పూర్వగిరిపై మఱియొక్కఁడు పశ్చిమాద్రిపై
నూది సమస్తమైన చదువొక్కదినమ్మున నీగ్రహించుటన్
మేదిని నీవు సూర్యు దిగమ్రింగితివన్నది పుట్టఁబోలు తం
డ్రీ! నయదెల్పవే యిటుల దేవరహస్య మొకొక్క డీకృతిన్.

సందర్శనము

అది చిన్నిచిన్ని ముత్యాలు మిత్యాలుగా
సెలయేటిలో నీరు చిలుకుచోటు

ఆ చిన్ని సీటిముత్యమును ముద్దు
లొలుకు నా సమయ మర్కోదయమ్మ్మె

ఆ స్వర్ణ సూర్యోదయమ్మ్మె పర్వత పర్వ
తాంతరాంతర భూరుహాంచలముల

ఆ యంచలములపై నాడు నా యారుణ్య
మహహా! యెంతటి హృదయంగమమ్మ్మె

ఆ యకృత్రిమ రావణీయక వినూత్న
రత్నకాంతి ప్రవాహ నీరాజనమున

రాజిలుచు నున్నయత డె శ్రీరామమూర్తి
జలధరశ్యామ సుందర చక్రవర్తి.

మాణిక్యముగ విశ్వమాత్మ గర్భమునుండి
యావిర్భవిలిన ప్రత్యక్షమిమ్మ
చందనాంకురముగా జనకరాజమహర్షి
సాకుకొన్నట్టి కన్యాకుమారి
జాజితీగెగ రామచంద్ర మందారమ్ము
నాశ్రయించిన తదాయత్తచిత్త
తోడునీడగ భర్తతో ఘోరకాంతార
మనుగమించిన ప్రణయప్రపూర్ణ

ధరణి జనయిత్రి, తడసహోదరు లొసంగు
జేగురుం గుంకుమము నారచీరదాల్చి
చూచితే సీత చక్కని చుక్కలీల
నెటుల నిచ్చెనొ జీవితేశుమ్రోల.

మృదు మధురస్మిత పూర్వక
మదిగో! శ్రీరామచంద్రునానన బింబా
భ్యుదయమయి వెడలుచున్నది
యదనిదియేసుమ్ము తద్వచోమృతమానన్.

కోరినంతగ బుషికోటు లారాధింప
బారణంబొనరింప ఫలరసమ్ము
తీర్థమాడంగ నదీప్రవాహజలమ్ము
వస్త్రమ్ముగ ధరింప వల్కలమ్ము
జపతపమ్ములఁ దీర్ప సాంద్రవృక్షచ్ఛాయ
అట నధిష్ఠింప గృష్ణాజినమ్ము
ఆనందమొంద నాత్మానుసంధానమ్ము
విశ్రమింప స్వయంకృతాశ్రమమ్ము

పవ్వళింపంగఁ బచ్చకప్రంపుటనటి
యాకుఁ బాకను లేఁజివురాకు పాన్పు
కలదె? లక్ష్మణ! స్వర్గలోకమునైన
బావనంబీ మహారణ్య జీవనమ్ము.

పఱిచిన రత్నకంబళము లట్లలరారు
నెలమేటిగట్ల పచ్చికబయళ్లు
గోగణమ్ముల మేపుకొనుచు నాలాపించు
విప్రబాలుర సామవేదగీతి

ప్రతి ఋషీశ్వర కుటీరమ్ము వెల్వడీవచ్చు
వైశ్వదేవ సుగంధవాయు లహరి
ఫలభారమూని చూపఱకు నమ్రత్వమ్ము
బోధింపవాలిన భూరుహములు

ఆశ్రమ మహీరుహమ్ముల కవరియువలి
యపరసంధ్యా సుపర్ణ సూర్యాస్తమయము
ఆమహీరుహ మంద.సందానిలముల
హాయి యలవడు పెంతపుణ్యమున వత్స!

ఫలవృక్షముల మధ్యభాగమం దొక్కొక్క-
యతికి నొక్కొక్క పుణ్యాశ్రమమ్ము
ఆశ్రమాశ్రమమునం దఖిల విద్యాబోధ
కొఅకునై యొక్కొక్క గురుకులమ్ము
గురుకులమ్ముల(జుట్టుకొని దున్నకం ద నీ
వారమ్ము పండు కేదారకములు
కేదారకములలో గ్రింద రాలినయట్టి
కొలుచు భక్షించు శకుంతకోటి

ప్రతి శకుంతము సాయంప్రభాతములను
దినదినము, బాడు తీయని తేనెగీతి
గీతిగీతియు శబ్దించు గిరులదరుల
రమ్యగంభీర మిమ్మహారణ్యభూమి.

నిమ్మకు నీరమెత్తినటు నెమ్మది నుండురు భూ వికార నా
ట్యమ్మెయొ యొయింగ రిచ్చటి గృహవ్రతు లెంతటి పుణ్యమూర్తులో,
యిమ్మహనీయులైన ఋషుతే సుమి లక్ష్మణ! వారిధారసా
మ్యమ్మున నున్నవారు భువి మానవ ధర్మలతాభివృద్ధికిన్.

తెరువరు లెవ్వరేని యపదెంతురొకోయని ద్వారకవాటమున్
తెఱచియె యేగు నొక్కొడ నెదేపనియున్న గృహస్థు--- వచ్చుత్రో
వరులును, ఎంత గావలసివచ్చునొ యంతకె వాడిపోవుచుం
దురు తమదారి వస్తువుల తొంటియటుల్ పదిలమ్ము సేయుచున్.

సమిధలుతెచ్చి యీయఁగ గజంబులు, వేళయెఱింగి యంచలన్
నెమిళులు తెక్కలన్ విసరి నిప్పు రవుల్కొనఁజేయ నగ్నికా
ర్యము నిరతమ్ము ఋత్విజులె యాత్రిమహర్షులు, తత్తపఃప్రభా
వము గనఁ జిత్రమౌ పసులు పక్షులకేనియు భక్తిభావమే.

అశరీరంబగు వాక్కుచేత నుపసంహారమ్ముతోబాటుగా
నిశితాస్త్రమ్ములనే పరశ్శతమునో నిర్మించుటేగాక బ్ర
హ్మ శిరోనామకమే సృజించిరి మహాస్పందుండి నేఁడెంతగా
వశమో చూచితె యీ ఋషీశులకు శబ్దబ్రహ్మమో లక్ష్మణా !

అక్షరసంపుటీకరణ మందెటులీ ఋషికోటియట్టి వి
శ్వాక్షుని విశ్వతోముఖు ననంతు నిముడ్చిరో యింతలేని పం
చాక్షరిఁ బంజరంబు శుకమౌటెటో యంతటి విశ్వమూలుఁడా
రక్షకుడెంత విస్మయమురా సరిలేదుర బ్రహ్మవిద్యకున్.

శబరి

నిరతమ్మున్ బచనాదికృత్యములకున్ నీవొక్క పంపాసరో
వరతీర్థమ్మో గ్రహింతు వీ యుదయ మవ్వా ! యేరొకో పూఁబొదల్
గురియన్ దొన్నెలఁ బట్టితెచ్చితెటనో కోనన్ దుషారమ్ము నీ
గురురాణ్మోళి తపస్విచంద్రుఁడు మతంగుం డిందు విచ్చేయునే ?

అవునులే యంతకన్న నెక్కువ మఱేరు
తపసుఁజేనెను పెంచి పెద్దగ నొనర్ప
నిజము నమ్ముము నాతల్లి ! నీవటన్న
వాఁడు మూన్నాళ్ళ గ్రుడ్డునుగూడఁ గావు—

పుట్టిన నెత్రుకందునినుఁ బుట్టినచో పడవైచి పోవఁగా
నెట్టులఁ జేతులాడినవొ యే యసిఘాతముచేత నామనం
బట్టులుగా శిలాకఠినమైనదొ చెప్పఁగలేము తల్లి క
న్నట్టు బుణానుబంధమది యక్కడికే సరిపోయె నంబికా !

పువ్వుకన్నను బువుతోడ(బోల్చ(బడిన
యేదొ మజియొండు మనమున కించునట్లు
సంతతిం గంటకన్నను సంతతిగను
జూచుకొనుచుంటలోననే చొక్కె మౌని.

ఒక్కగా నొక్కరితగాగ నున్నయట్టి
సుతనె మఱచెను నినుగొంటసుతగ మౌని
చుక్కకద! యయ్యరుంధతి చూడుమమ్మ
దైవచిత్ర మ్మదెంతకెంతకును జాలు.

ఆవిధ మంతటితోడం
బోవక యమౌ్మని హృదయపుట ముద్రితమై
దైవమును దైవమనుకొన
నావలన విశేషమేమియని యనిపించెన్.

ఏవస్తువైన నటుపై
దైవముగా(జూచుకొనుచు(దల్లీ! మూలం
బీ పొటనెగద యాత్మ పు
రోవృద్ధి నతండు విశ్వరూప మెటింగెన్.

సరికానీ యది, కాచికాచి తపసుం జాలించుపై నోటి ముం
దరికిన్ శిష్యులు దెచ్చియిచ్చు ఫలమాత్రంబేవి గైకోగగ గ
న్దెరువండే యొక కొన్నినాళ్లగ నమాధిన్ నీదు సన్నాహమున్
బరమోత్సాహము దన్నిమిత్త మెటు లవ్వా! సుంత వాక్రువ్వవా.

తరుబాలలు ముద్దుం బువు
లిరుచాయలు నద్దుచుండ నెంతేని మనో
హరమంబ! పాఱుటాకుల
విరచితమది పసిఁడిటేకు విడుదలకంటెన్.

మరకత తృణవేదిక లే
ర్పుచితి కూర్చితి ప్రవాళ పర్యంకమ్మున్
చిరపరిచిత ప్రదేశమె
సరి క్రొత్తంజూతు సారెసారె కిదేమొ.

గ్రువ్వం గాఁబడినట్లుగాకను కుదుర్కొన్నట్టు లే పువ్వు కా
పువ్వే తానయి పుట్టివచ్చినటులే పూదండ కాదండయే
అవ్వా! చిత్తము విస్మితంబగును నీ యావేగముం జూడఁగా
నెవ్వా రెంతటి పూజ్యపాదులిటుగా నేతేరగానుండిరో.

అది యే మిట్లరుదెంచుచున్నవి మనుష్యాకారతంబూని యి
య్యుదయారుణ్య హిరణ్మయప్రభయు విద్యుల్లేఖయున్ నీల తో
యద మాహా!—యిపు డెంతలో(జెదరె? జూపవ్వా! యెటుల్! నిత్యస
త్య దయారాసులు లక్ష్మణానుగత సీతారామ లోకేశులా?

పఱతెంచు త్రోవ జక్కం
బఱుపంగా లక్ష్మణుండు ఫలుకొడుచు నిన్
దరియుచు నున్నారదె నీ
చిరకాల తపఃఫలములు సీతారాముల్.

ఓ శబరి! వచ్చిరిరుగో ఫ
లాశను లభ్యాగత స్వయంవిష్ణువులై
దాశరథులు నీ యెడల ద
యాశరథులు స్వగతమేల స్వాగతవేళన్.

ఎదురుపని తోడుకొని త్తే
వెదుటికి వారంత వార లేతెంచిన నే
మిది కన్ను లప్పగించెదు
ముదియవ్వా! యర్ఘ్యపాద్యములె కొనితేవా?

ఈ పాటి నీరమర్ష్యమె
నా పాలిటి రామచంద్రునకు నని వగచే
దూపిలిదూపిలి మ్రాన్పడి
తో పాప మిటున్నదాన వున్నటు లంబా !

ఆపోజ్యోతిగదా యత(
డా పాదంబంటి వెడలునది యెదియైనన్
దాపత్రయ హారమగు గం
గాపగ యగుగాద ? జనని ! యది సరికానీ.

కడకు నొక చుక్కయునులేదె కనుల, మున్నె
యున్న బాష్పంబు సర్వంబు నోడ్చినావె ?
అల్ల యుదకమె ప్రత్యక్ష మయ్యేనేమొ
అమ్మ ! నారాయణస్వరూపమ్మ గాగ.

ఎందెందులకేగెనొ త
త్సందర్శనమునను దిరిగి తత్సంస్పర్శన్
డెందము కుదుటంబడె నే
మందునొ తడవుచును బెదవు లాడింతుగదే.

శ్రమ యింతో యిడినాను స్వామి ! సయిరించంజెల్లు నిన్నెంతదూ
రము రప్పించితి నేమినేతు మృతిచేరన్ రాఁ దపస్సంత తీ
వ్రము గావింపక తప్పదయ్యె, నినుఁ దీరా చూడ నో యంత్యకా
లమునందన్న భయమ్మె యింతకును మూలంబయ్య రామప్రభూ !

కృప యీనాటిక ? యేది నీదు నగుమోమేదీ యిటుల్ చూపు— దూ
రపుఁ జూపానదు రమ్మ డగ్గరకు వార్ధక్యము మెండయ్యె ! ము
న్నెపుడో రాలక నీ నిమిత్తమె నుమా ! యేనింతకాలమ్మ్ భూ
మిపయిన్ నిల్చుట యెల్లఁ—జూడు మెటులన్ మేనెంత జీర్ణించునో.

నడలో నెంతటి యుదమున్నయదిరా నాయన్న ! భూదేవి నీ
యడుగుల్ ముద్దిడికొంచు నున్నదియొకో యన్పించె సీ విట్లు కా
లిడిరాగా యొక యింత పల్కగదవోయీ యెట్లు చెల్లింపఁ జా
చ్చెడినో చూతము శారదాచరణ మంజీరమ్మె సుంకమ్ములన్.

తరుణుండా ! తరుణమ్ము వచ్చెను, ధనుర్ధారీ ! ఇటుల్ రమ్మ డ
గ్గఱగా నా కథయంబొసంగ....గవచీ ! కాపాడుమా, ఖడ్గి ! నా
దురితమ్ముల్ తెగటార్పఁగావలెఁ జుమా, దుర్వాదళశ్యామ ! మ
త్పరమైయుండును శ్రీ వికుంఠనగరీ ప్రాణప్రయాణమ్మునన్.

రాతిన్ నాఁడొక నాతిఁజేసితివి స్పర్శన్. దర్శనంబిచ్చి యా
నాతిన్ నేఁడొక రాతిఁజేసితివి ప్రాణం బెప్పటట్లుంచి, యీ
హాతీతమ్ములు నీ మహామహిమలయ్యా ! చెప్పిచూడంగ నా
కే తన్మాత్రకు శక్యమౌనె మఱి నేనేమైన శేషాహినే.

నిద్రాహారములన్ ద్యజించితిని మున్ నీరాకకై — నేఁడు పూ
జాద్రవ్యమ్ముల సేకరించియు సమర్చ్యావాంఛయేలేక యే
త్వద్రూపమ్మునఁ జొక్కఁజొచ్చితిని — చిత్తం బెంతకున్ గూడఁ జి
న్మ్యద్రం బాయ దికెట్లు నీ కొసఁగికొందున్ దండ్రి ! యాతిథ్యమున్.

చరణము లిట్టులుంట సహజంబుగనె యరుణమ్ములౌటనా ?
కఱకుఁబథమ్ములన్ నడువఁ గందుటనా ? పరమప్రమోద భా
సురఁడవుగాఁగ నాదు కనుచూడ్కికిఁ గానఁగవచ్చుటెల్ల నీ
స్థిరతర ధర్మదీక్షయిడు తృప్తిన ? నీ నగుమోముచేతనా ?

చరణములు కడుగఁగా నీ
యరకాలే పద్మతీర్థ మందించెను నీ
కరముల కర్ఘ్యంబిడి మం
దిరమునసే శంఖచక్ర తీర్థము లెనసెన్.

సురటులఁ జేసిన వాకుల
నరటులు, నీ వెన్క వీపునందలి వింజా
మరకేని వీవ నింతకుఁ
దరియించెడి యోగమున్న దారియు దొఱకున్.

నా పూర్వపుణ్య పుంజమ
నా పూజాఫలమ రామ! నాకుం జెపుమా
యీ పుట్టుక కిఁక జెల్లే
నా పునరావృత్తి నిరుపమానంద ఘనా.

చిరకాలమునకు నా నా
మరుచికి రూపమువచ్చె మదికే మున్ గో
చరమైన నీలమణిగని
చరితార్థంబయ్యెఁ జర్మచక్షువుగూడన్.

తహతహపడుటను నెంతటి
మహిమగలదొ నేటి కెటిఁగె మది పూర్తిగ నా
గృహవర్తి రామమూర్తిగ
గుహలోపలి విశ్వమూర్తిఁ గొని యిటు తెచ్చెన్.

అడవుల నొక్కటే తిరుగుటొటను పొక్కఁగఁబోలు పాదముల్
కడిగెడువేళఁ జేతి కలికాళులు నివ్వరి నూగొయన్న కైవడి
వడి తవిలెన్ రఘుప్రవర! వానిపయిన్ హిమమిశ్రితమ్ము కా
బడిన పటీర చర్చయిడి పట్టుదు నీ సురటీ నొక్కింతగన్,

స్పృశియింపంగదవోయి యింత మృదులంబీహస్త మెట్లంత క
ర్కశమై యుండినయట్టి యా శివ ధనుర్భంగంబు గావించె నీ
వశమై యెయ్యది యెట్లుగాగనయినన్ వర్ధిల్లెడింగాదె బా
లిశ లస్మాదృశ లే మెటింగెదరు నీ లీలా వినోదమ్ములన్.

కలశీ! శ్రీహరిపాదముల్ గడిగితే—కైసేసితే హారమై
తులసీ! నా పనమాలి కంఠమును—దోడ్తోరఁడు రండో ఫలం
బులు పానీయముఁన్ మనోరథఫలంబున్ దృప్తినొందింపఁ—జా
యల నిశ్వంబడి పట్టినార? తరులారా? పూల వింజామరల్.

తృణముల్ పచ్చలగద్దెలై నవి పువుల్ తీగెల్ మహాదివ్య భూ
షణముల్ గాఁ బరిణామమొందినవి నీ సంకల్పమాత్రంబుచే
నణువన్నట్టిదె మాఅదో యిటుల బ్రహ్మాండంబుగా మంటినే
మణిగావించెడి యా నభోమణిని నిర్మాణించి మా కీయవో.

చిటిపొటి పూలనేర్చి విరచించితి సూ ! నవరత్నకాంతి సం
ఘటితపు ముద్దుటుంగరము కైవడిగా నొక తీగచుట్టు నీ
చిటికెన వ్రేలికిం దొడిగి శ్రీ రఘునందన ! చూచుకోగ నీ
ఘటము ననుగ్రహింపగదె కన్నులకుం గఱువెల్ల దీఱగన్.

లక్షల్ స్వర్ణమణీ ప్రభావిలసితాలంకారముల్ గల్గియున్
వీక్షాలంకరణమ్మొకండె తసకున్ విశ్వప్రభుత్వం బిడన్
సాక్షాద్విష్ణువు రామచంద్ర నరసంజ్ఞన్ నేఁడు నట్టింటిలో
నిక్షేపంబయి నిల్చెఁ గళ్ళయెదుటన్ నేనెంత ధన్యాత్మనో.

పుడమికి డిగ్గి నీ పరమపూరుషతన్ గడబెట్టుకొంటివే
కడకొక రాజగర్భమునఁ గల్గితివన్నది గూడఁ బోయి యి
వ్వీడువునఁ బాదచారిగఁ బ్రవాస మొనర్పఁగ జొచ్చినావె కా
రడవులఁబెట్టి దమ్మి నిజమైన నరత్వము నిర్వహింపగన్.

చూచితె రామ ! నీ కెదురుచూచుచు నా కనులిట్లు కాయలన్
గాచుటెగాక యాశ్రమమునంగల యీ తరులేనిఁ గాయలన్
గాచెను నీకు నర్పణ మొనర్పఁగ నెప్పటికేది యెంతగా
నోచునొ యేమొ యెవ్వరు గనుంగొనఁజాలెదరయ్య ముందుగన్.

విందును మీరలిట్టు లడవిం జరియించుట కంటి నేఁడు క
న్విందుగఁ గాని మీకు నిట విందునుగూడ నొసంగు భాగ్య మీ
బొందికి నున్నదంచుఁ దలపోయను—చిద్ఘనమైన యెంత యా
నందము గూర్చి రెట్టి కరుణావరుణాలయులయ్య రాఘవుల్ !

అది కంద మ్మొక యింతతెచ్చి యిడనా ? యానందకందమ్మ ! యి
య్యది మాకందము చెప్పనేల రుచి, మాయందాలకందమ్మ ! యిం
దెదియున్ మూలమునైతమున్ మధురమోయీ! వేదమూలమ్మ ! నీ
హృదయస్ఫూర్తి శుచిస్మితం బిటుల రానిమ్మా రఘూత్తంసమా.

ఎది యపరాధము జరిగిన
యదియో లక్ష్మణుఁడు కటములదరగ బెదవిం
గదలింపనుండెఁ—దెలియుద
మది ముందుగ, వేడుకొందమాపయి శబరీ !

ల క్ష్మ ణుఁ డు

పండులు మెండెగాని యెదిపట్టిన చిత్రము ! పక్షి యాడిన
ట్లుండె నిదేమిపాప మవిగో పలుగాట్లు; వివేకశూన్యవై
పండిన నీవు నీ తపసు పాడఁబిపోవునటుల్ కృపాసము
ద్రుండగు రామభద్రు నొక రుద్రునిగా నొనరింపఁ జూతువే.

రుచిరఫలమ్ము లేర్పఱుపరో ఋషు లెవ్వరుగాని నీవలెన్
శుచి గమనింపరైరె ; విధిచోదితమై యెటు భ్రష్టమయ్యె నీ
సుచరిత మంతయున్ గనిన సూనునకే యిడరాని యెంగిలె
ట్లుచితమటంచు నెంచితొ రఘూద్వహానంతటి విశ్వమూర్తికిన్.

అంబా ! నీ యపరాధ మెంత మహనీయారాధనంబయ్యె లో
కంబం దెవ్వరి పుణ్యమింత పరిపక్వంబయ్యెఁ జేసాచెఁ జి
త్రంబీ యెంగిలిపండ్లకే రఘుకులో త్తంసంబు దైవంబు భా
వంబేచూచు నితఃపరంబు లితరుల్ పాటింతు రన్నట్టులన్.

భ్రదికితిమి తల్లి ! యెంతయు
సదయుఁడు నీయెడల రామచంద్రుఁడు నీ విం
కెది చెప్పుదలతొ చెప్పుమి
యదియెల్లను స్వామివార లాలింపంగన్.

ఒక్కొకపండె నే నొసఁగుచుండ రఘూద్వహా ! యారగింతువే
ప్రక్కున గూరుచుండి కసుపండువుగా రుచు లెచ్చరించుచున్
జిక్కుతె ? నేటికిన్ దపసుచేయఁగ జేయఁగ వీవనీయవే
మక్కువదీఱ నా వలపుమామిడి లేఁజివురాకు వీవనన్.

నిరతధ్యాస ఫలించి యిప్పటికిగా నీ కోటికందర్పసుం
దరరూపామృత మారగించుచును జెంతంజేరి సీతామనో
హర ! హస్తార్పితముల్ పొనర్చుకొని యాయాపండ్లఁ దిన్పించితిన్
దరమా నా సుకృతమ్ము నెన్నుకొనఁగాఁ దైర్యిలోక్య మాణిక్యమా.

మామకభక్తియన్న దణుమాత్రము లేకెటు మాయమయ్యెనో
యేమిది యొక్కటే మమత యేర్పడె నీవొక బిడ్డవైనటుల్
రామయతండ్రి ! యింత మధురంబయినట్టిది పామరత్వమా ?
భూమిజనమ్ము దీనగద బొందినె స్వర్గసుఖమ్ము గాంచుటల్.

శ్యామలకాంతితోఁ గనులు చల్లనజేయుచుఁ గూరుచుంటినే
నేమి యెసంగబోవుదునొ నీవదియే ప్రియమైనయట్లు లెం
తే మురిపింపఁజొచ్చెదవు—నేఁడు గ్రహించితి బ్రహ్మచారిణిన్
బ్రేమరసమ్ము తల్లికెటు బిడ్డపయిన్ బ్రవహించుచుండునో.

నరరూపమ్మున వచ్చితే యతిథివై నాయింటి కీనాటికిన్
సిరిగూడన్ గనులందుఁ బెట్టుకొని నిన్ శ్రీమన్మహావిష్ణుగా
గుఱుతింపంగను బుండరీకములె యక్షుల్ చాలవే యేరికుం
దురఁ ? యింకిట్టి యనంతదృష్టి భవమూడ్చున్ లేర నే నింతటన్.

తటిసింభోచుచు బాచముల్ గడుగగా—తల్లింబలెన్ జెక్కులన్
జుంబుకంబున్ గొన ప్రేమలన్ బుణుకనో—నోరార నిన్ బిల్వగా
నుబలాటంపడఁబోనో—తండ్రివలెనే యోరంతప్రొద్దేని నా
శబరీజన్మమె జన్మమన్నను రఘుస్వామీ ! కృతార్థం జుమీ.

నా పాపక్షయమయ్యెలే సకలమున్ నా జన్మ మీనాటికిన్
సాఫల్యమ్మ గడించెనెమ్మ తులసీసమ్మిశ్రితంబైన నీ
శ్రీపాదోదక మారగించి పునరావృత్తిచ్ఛిదంబైన నీ
ప్రాపుం గాంచితి నింక నేమివలయుఁ భాగ్యమ్మ నా పాలికిఁ.

శిశువటు లాడఁజూచెదవు చేతులలోపలఁ జిత్రమౌ జతు
ర్దశభువనాధినేతవగు దైవశిఖామణివయ్యు నెఁతగా
వశుఁడవొ భక్తికిన్ దెలియవచ్చెను నిశ్వసనమ్ములో దివా
నిశ మటులూగిపోయినది నీవని విశ్వసనమ్మ గద్దెడిన్.

నానాయజ్ఞఫలస్వరూపమగు సంతానమ్ముగా నాదిల
క్ష్మీనారాయణు నిన్ను గర్భమునఁ గాంచెన్ గాని కౌసల్య మ
ద్ధ్యానైకాగ్రత నీకు నీవె యిటు మత్సంతానమైపోవ స
న్మానం జొచ్చితి వింతకన్నఁ గలదే యోగమ్ము యోగమ్మనన్.

నడచి గృహాన కీవు రఘునాథుఁడుగా నరుదెంచి నంతనే
యెడఁద గ్రహింపకున్నయదియే మునుపెన్నఁడు నీదురూపు గ
న్పడనిదె క్షీరసాగరమునన్ శయనించు ననంత పద్మనా
భుఁడవె గదయ్య పూను ప్రతిముద్రను నా నడినాళసుందునన్.

ఉభయత్వమ్మున కొక్క నీవె కుదురై యున్నావు జాంబూనద
ప్రభతో నయ్యెడఁ బద్మనాభుఁ డసుపేరన్ నీలజీమూతస
న్నిభతన్ రాఘవుఁడన్నపేర నిచటన్ నిత్యుండవై దాననే
ప్రభు ! నీ నామము తారకం బుభయమున్ ద్రాపింప జీవాళికిన్.

ఆ నీ క్షీరసముద్రమే యివట నా యాహ్లాదమై నిండెనా ?
యీ నా లక్ష్మణుఁ డచ్యుతానంతశయనంబేనా ? యిటుల్ చూడు నీ
వేనా ధ్యాననిమగ్ననౌ నెడల నాయీచిత్తపద్మాన ల
క్ష్మీనారాయణమూర్తిగా వెలసెదో శ్రీరామచంద్రప్రభూ.

నిశితాస్త్రి ! ఖరదూషణాదుల వధన్ నిచేయుటంచేసి కొం
త శమించెన్ మునికోటి కిచ్చటను పైత్యశ్రేణిచే బాధ, కా
ని శరణ్యా ! యెపు డివ్వసం బఖిలమున్ నిష్కంటకంబౌనో దీ
వ్యశరా ! నానవవర్షనీరద శరీరా ! హాయి చేకూరగన్.

మొగమున్ లక్ష్మణువంక బెట్టుకొని చూపు సీత కందించుచున్
స్వాగతంబా భరత ప్రమేయముగ నీషన్మందహాసమ్ముతో
జగతీరక్షణ ధూర్వహంబయిన హస్తంబెత్తి భాషించు నీ
సొగసందెంతగ ముద్రితమ్ము కరుణాపూరత్వ మాత్మప్రభూ !

పరమేశుండని భక్తి మ్రొక్కుదున ? పాపండంచు లాలింతునా ?
ఇరుచందమ్ములు నొక్క నీయెడలనే నీక్షించుచున్ లోన ని
వ్వేఱుపాటొందుచు మిన్నకుండుదున ? నీవే చెప్పవే వీనిలో
తరణోపాయ మదేదొ దాశరథి-నా దాక్షిణ్యపాథోనిధీ.

ఎడద యిదేమొకాని యొకటేమెయి నాట్యమొనర్పఁజొచ్చె లో
విడి ముడియేదొ పించియము విప్పిన నెమ్మివిధాన, నీవు నా
కిడియెడి లోకమేదయిన నిప్పటి నీఘనచిన్స్వారూపమున్
బడసినఁజాలు సుమ్మిదియె ప్రార్థన నా రఘువంశవర్ధనా !

నరరూపమ్మున నున్న దైవమునకుఁ నా తండ్రికిఁ నీకు శ్రీ
హరి కాత్మార్పణమే యొనర్ప నిఁక నేలా సఖ్యముఁ వందన
స్మరణమ్మ్మ్ శ్రవణమ్మ్ కీర్తనము దాస్యం బర్చనా సేవనల్
వరముల్ మాత్ర మిఁకేల కేవలము నేవైకుంఠమే మెట్టిగఁ.

తాపంబెట్టిదియుఁ శమించు నీక నంతంబస్నదే చేని యే
పాపంబేనియు రూపఱుఁ మదిని సంపద్గర్వదారిద్ర్యదుఃఖాపద్భీతు లడంగిపోవు, ఎముదాపై, సర్వసంప్రాప్తికిఁ
నీ పాదాంబుజసేవ మూలము సుమా నిక్కమ్మ లక్ష్మీశ్వరా.

జగమల్ సర్వము కుక్షిలో నిముడ నిశ్వాసమ్మలై పోవఁగా
నిగమమ్ముల్ లవమేని వృద్ధియును హానింజెందకే శంఖ చ
క్ర గదాద్యాయుధహస్తుఁడై కలశపాథోవారసంవాసియౌ
భగవంతుఁ సకలార్తి సంకటవిమోభాస్వంతుఁ గీర్తించెదఁ.

హరి నారాయణు నావివిష్ణు జగదేకాధ్యు విశ్వంభరుఁ
బరముఁ భవ్యు ననంతు భక్తిసులభుఁ బ్రహ్మణ్యు సంసారసం
హరణుఁ నిర్మలు నిర్వికల్పకుఁ ద్రికాలాబాధ్యుఁ గూటస్థు నె
వ్వఁడు నిన్ లోఁగనుగొంద్రొ వారెసుమి జీవన్ముక్తు లాత్మేశ్వరా!

హృదయం బూర్ధ్వముఖం బొనర్చుకొని నిన్నేకాగ్ర భావమ్మునన్
వెదుకంగా వెదుకంగ వాయు వొకఁడే విశ్వాయువై తోచి యం
దొదిగెన్ నాచెము బిందువున్ గళయు నిస్నూహించుచున్నంతలో
నెవ చేదో పెనుమోహనిద్రఁ బడిపోయెన్ నాఁడు చిత్తమ్ముగన్.

ఆ సూత్రాత్మగనున్న వాయువున కీవంతర్గతజ్యోతివై
యీ సర్వమ్మం జలింపఁజేసెదవె తండ్రీ : లోకసామాన్య స
త్యాసత్యాతిగశుద్ధసత్యమువ్వదీయ స్వస్వరూపమ్మ నీ
భాసమ్మున్ జిదచిద్విలాసమును దుష్పారమ్మ లాత్మేశ్వరా.

ఎటులీ చిత్రవిచిత్రపుం బ్రకృతి యయ్యెన్ దండ్రి : నీ నిర్మల
స్ఫటికాకారము వర్ణముల్ సయిత మస్మన్నేత్ర సంబంధులై
నటులే తోచెడి నూర్ధ్వమూలముగ దేహాశ్వత్థవృక్షమ్మ నీ
విటు కల్పించుటచేఁ గనంబడెద నీవే యిన్నిరూపమ్మలన్.

ఓంకారరూపిణే యుగధారిణే మనో
ధ్యానగమ్యాయ తుభ్యంనమోస్తు
అప్రమేయాయోదకాహుతి ప్రీతాయ
భక్తప్రియాయ తుభ్యంనమోస్తు
ప్రకృతేః పరాయ కారణ శరీరాయ రా
జాధిరాజాయ తుభ్యంనమోస్తు
రాఘవేంద్రాయ సర్వగతాయ వేధసే
సాక్షిమాత్రాయ తుభ్యఁనమోస్తు

భవ ధనుఃఖండనాయ తుభ్యంనమోస్తు
ప్రార్థితాఖండలాయ తుభ్యంనమోస్తు
బ్రహ్మపూజ్యపదాయ తుభ్యంనమోస్తు
పరమకారుణీకాయ తుభ్యంనమోస్తు.

కడచినదేదియో కడచెఁగాని రఘుప్రవరా !—యికన్ నినున్
విడువగనోప—నీదు వెనువెంటను నేఁ జనుదేరనోప—నీ
యడుగులు కళ్ళకద్దుకొను చాక్రమభూమినె యీ శరీరమున్
విడిచెద—నిన్నినీళ్ళు విడిపించెదె నీ శబరీనిమిత్తమై.

ఓయీ ! కాయమిదెంత మోహజనకంబో యల వైకుంఠ మే
స్వాయత్తంబయియుండినన్ శబరి నేనన్ స్వాభిమానమ్మ్ నన్
బాయం బోదనిపించుచుండెఁ బతనావస్థన్ సమేతమ్మ్ తం
డ్రీ ! యే ప్రాణికదే మహామధురమౌనే యిట్లు నీ సృష్టిలో.

ఆ వైకుంఠపురమ్మునుండి భవదీయాజ్ఞానుసారమ్మ్మగా
నా వాకింటికి వచ్చెఁ పుష్పకవిమానంబన్న యానందమే
యావిర్భావముగా దిదెక్కడి యిహ వ్యామోహమో విష్ణువై
రావే రాఘవ ! యిట్టి సర్వమమకారమ్ముల్ నివారింపవే.

పూపల్ పాపము మాధవీవకుళముల్ పుష్పించుటం జూచియే
నీ పోఁగూడదొ యేసుపెంచు హరిణంబేప్రొద్దు నీరాడునో
యోపంజాలదు నా ప్రయాణమును లోనూహించి కాఁబోలు శో
ణోపాతమ్ముగ నోడ్చుచున్నయది కన్నీ రేమి వైకుంఠమో.

ఎంతటి వెఱ్ఱితల్లివొగదే ఋణమన్నది తీరె నీకు నా
కింతటితోడ నీ వెఱుఁగ కెప్పటియట్టులె నవ్వుకొంచు వా
సంతిక ! పూలరెక్కలను జూచుచునుంటివ ? యౌనుకెమ్మ యీ
సుంతయునేని ముందెవరు చూడఁగ వచ్చెదరమ్మ యియ్యెడన్.

క్రమముగ దాటిపోయి శిశుగండములెల్ల లవంగి నేటికా
లమునకు గాదటమ్మ కనులంబడె దీ రఘుదాము మోముపై
నమరిన స్వేదబిందులటు లందపుటిక్కలఁ బూలమొగ్గలన్
నిముసములేగదమ్మ యిక నీ సొబగున్ నిను జూడ నోచుటల్.

ఎట్టుల బెంచుకొంటి నిను. నెక్కడ నొచ్చెదవో యటంచు నిన్
ముట్టగనైన లోవెఱతు ముట్టెను నాఋణమెల్ల నేటితో
పటి ! శయించి నీ చివురుపానుపుపై ఫణిరాజశయ్య ను
న్నట్టె సుఖించె నా దశరథాత్మజు డోలవలీమతల్లికా.

తిరుగన్ జూడఁగరా నికెప్పటికి నీ తీర్థమ్మ పంపాసరో
వరమా ! యీ యొకసారితో సరిసుమా ! పత్నమ్మనే చూడు మే
మరకేమేళను నాకు మారుగను గోమాణిక్యమా ! రమ్మ నా
హరిణమ్మా ! కడసారి మూర్ఖానగనిమ్మా పోవ ప్రొద్దయ్యెడిన్.

కని పెంచిన పిత్రృపాదుల
కును గలుగని భాగ్య మిపుడు కూడెను నీకున్
జనసీ ! ఈ రాఘవు వెదియో
యనుచుండిరి వించు చేరుమమ్మా పరమున్.

ప ర ము

డగ్రంబైన తపమ్మునన్ గెలిచి శీతోష్ణాది సర్వస్వమున్
జాగ్రత్ స్వప్న సుషుప్తులన్ గడచి షట్చక్రమ్ములన్ దాటి బ్ర
హ్మాగ్రంధిన్ సడలించి మానససరోహంసమ్మ నీవారభా
కాగ్రంబంతటి సూక్ష్మతన్ నిలుపశక్యంబే యిఁకెవ్వారికిన్.

ఆ హంసమ్మొక దేవయానముగ నీకై యాయితంబయ్యె నీ
దేహం బింతటితో ఘనిన్ విడిచి జ్యోతీరూపతం జెంది యా
రోహింపం గవవమ్మ నిన్నచియె చేర్చున్ విష్ణులోకానకున్
సోహం సోహమటన్న దేమరకుమమ్మా ! నీవు లోలోపలన్.

అమ్మ ! మహామునీంద్ర హృదయంగమమైన మనోవిహంగమా
ర్గ మ్మిదియే జనుశ్శతపరంపరలన్ గడియించుకొన్న పు
ణ్యమ్మున జేసిగాక తరమా ? మును సొచ్చినయట్టి బ్రహ్మారం
ధ్రమున నిర్గమింపఁగ— మతంగమహర్షులు మూల మింతకున్.

శబల బ్రహ్మము నావరించిన ప్రపంచం బట్లు సర్వంబునన్
గుబుసంబట్లు శరీర మియ్యదియు నీకుం గల్గె నివ్వాళలో
శబరీ ! రూపమునం దరూపతను సాక్షాచ్ఛ్రీవికుంఠమ్మునన్
దటిసుల్ మున్నెవరంద(జాలని విముక్తత్వమ్మ(గైసేయుమీ.

వైకుంఠము

అదిగో ! ద్వారము ద్వారమున్ దనకు(డాసై వీడెడుం జూడు ము
ప్పది ముక్కోటుల దేవతల్ నిలిచి రంభా ! పూలదోయిళ్ళతో
నెదురుం జూచుచు నిర్నిమేషతను లక్ష్మీకుండు వేంచేయునో
ఒదుగుల్ వోవుచునున్నవారు మునుముం దున్నట్టి దిక్పాలకుల్.

వికచస్వర్ణసరోజమోయన మణీ ప్వపస్థలిన్ బారిజా
తకమధ్యస్థితమై సుధాసదసిపొంతన్ గోటిసూర్యోదయా
ధికలావణ్యమయస్వరూపము మెయిన్ దృగ్దృశ్య భేదమ్మ(ద్ర
ష్టకుదానీని వికుంఠమే స్థిరనివాసం బంది నీకింతటన్.

హరుఁ డాడున్ నటరాజచేషమునఁ దోడై శ్యామలాదేవికి
న్నెరమీటన్ హరివాసరోత్సవపు సందెన్ వచ్చి యేపేట శ్రీ
హరి యాస్థానములోన బ్రహ్మ లయవేయన్ శబ్దముంగొల్ప భృం
గిరిటుం డయ్యది నందికేశ్వరుఁడు మ్రోగింపన్ మృదంగఁబునన్.

హరి మోహిన్యవతారధారియయి యాహ్వానించి పేర్చేరునన్
సురలై యుండెడివారి కెల్లరకు బంచున్ ద్వాదశీపారణన్
జరుపన్ దివ్యసుధారసం బనుభవించన్ వచ్చు వైకుంఠమం
దిరమం దీవును వానిలోన నొక జ్యోతీరూపపై యుంచుటన్.

పువులం దీయఁగఁ బారిజాతము హరిన్ బూజించుకోవచ్చు నెం
డవడంగా హరిచందనద్రుమమునీడన్ జేరి క్షుత్తెల్లఁ జ
ల్లవడన్ గల్పకమిచ్చు కమ్మని ఫలాలన్ సాపడన్వచ్చు న
ల్లవికుంఠమ్మున నెల్ల సౌఖ్యములు కొల్లల్ కొల్లలో యంబికా.

శ్రీ మునిమాణిక్యం నరసింహారావుగారి రచనలు

1	కాంతం క్లీయతు	1	0	0
2	కాంతం కాపురం	1	0	0
3	కాంతం	1	0	0
4	నేనూ మాకాంతం	1	0	0
5	మునిమాణిక్యం నాటికలు	1	0	0
6	మునిమాణిక్యం కథలు	1	0	0
7	ఉపాధ్యాయుడు	1	0	0
8	తిరుమాళిగ	1	0	0
9	మేరీ కహానీ	1	0	0
10	దాంపత్య జీవితం	1	0	0
11	రేడియో నాటికలు	1	0	0
12	రాధబాబు	1	0	0
13	శరద్రాత్రులు	1	0	0
14	రుక్కుతల్లి	1	0	0
15	యదార్థ దృశ్యాలు	1	0	0
16	హాస్యకథలు	1	0	0
17	తల్లిప్రేమ	1	0	0
18	కథానికలు	1	0	0
19	దీక్షితులు	1	0	0
20	తగూ నెం. త్రీ	1	0	0
21	వినోద వ్యాసములు	1	0	0
22	నా స్నేహితులు	1	0	0

వ ల యు వా రు :—

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో, రాజమండ్రి

శ్రీ మాధవపెద్ది బుచ్చి సుందర రామశాస్త్రిగారి

1	ఉమర్ ఖయాం	1	0	0
2	బృందావనం	1	0	
3	శబరి	1	0	
4	పంచవటి	1	0	
5	శృంగార చాటువులు	1	0	
6	మృత్యుంజయం	1	0	
7	సుభాషితము	1	0	

శ్రీ వేదాంతకవిగారి

1	కెరటాలు	1	0	
2	కవితా సంస్థానం	2	0	
3	అవ్వాయ్ చువ్వలు	0	12	
4	దండయాత్ర	1	0	
5	వరదలు	1	0	0
6	గడుగ్గాయి	1	0	0
7	చినరసాలు	0	8	0
8	భగవన్మతభాష్యం 1 వ భాగము	1	4	0
9	డిటో 2 వ భాగము	1	0	0
10	నాయుడుబావ	1	0	0

శ్రీ విశ్వనాధ సత్యనారాయణగారి

1	ఆంధ్రపౌరుషము	0	6	0

వలయువారు:—

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో

రాజమండ్రి

3 కా

Check List

Book Number	AADOYG1161	Date	28/10/21
Front Cover	yes	Back Cover	yes
Blank Pages	iv, 39		
Missing Pages	No		
Prepared By	Hounika	Cutting By	Vameema
Scanned By	Sireesha	Pages	41